# ప్రేమాభిమానాలు

(కథల సంపుటి)



చలపాక ప్రకాష్

# ప్రేమాభిమానాలు

## కథల సంపుటి

## చలపాక ప్రకాష్

ప్రచురణ:

**రమ్యభారతి**

**విజయవాడ**

# Premaabhimanalu

(Short stories)

by

**chalapaka prakash**

November **2010**

Copies: 1000

© **Author**

Price. **Rs.50/-**

Cover Design: **Kala Sagar**

For Copies:-
**Ch. Krishna priya**
**1-4/3-36, Sanjay Gandhi Colony**
**Vidyadhara puram,**
**VIJAYAWADA- 520012**

**&**

**"Visalandra Book House" All Branches**

Printed at: **Vaasu Offset printers** vja-2

# ఆకాశమంత వస్తువుకీ, అణువంత కథనం!

## - విహారి

ప్రసిద్ధ రచయిత, సాహితీ విమర్శకులు

**చ**లపాక ప్రకాష్ నాకు ఎప్పుడో చాలాకాలం క్రితం పరిచయమైన మిత్రుడు. 'ఉత్సాహం కల యువకుడు' అంటూ వుంటాను. గొప్ప సాహిత్యాభిమాని. ఇప్పుడు 'రమ్యభారతి' త్రైమాసిక పత్రికా సంపాదకుడు. కొంచెమై వుండటం కొదవ కాదు అనే సూక్తికి ప్రత్యక్ష నిదర్శనమా అన్న వ్యక్తిత్వం ఆయనది. పట్టువదలని విక్రమార్కుడి తత్వంతో 'రమ్యభారతి'ని వామనస్ఫూర్తితో 'వృద్ధి' చేస్తున్న - లబ్ధప్రతిష్ఠుడైన రచయిత. చాలా కవితలూ, వ్యాసాలూ, కథలూ పండించిన గంభీరహృదయుడూ, స్నేహశీలీ!

ఇదిగో-

ఇప్పుడు 'ప్రేమాభిమానాలు' కథాసంపుటితో మన ముందుకొస్తున్నాడు.

కథని ఇట్టా రాయాలి అని చెప్పేరోజులు కావివి. ప్రక్రియగా ఆధునిక కథానిక గురించి ఎవరెవరు, ఎంతెంతగా ఉపన్యాసాలిస్తున్నా- కథాశిల్ప విశేషాల పట్టింపు పలచనైపోతోంది. అలాగే వస్తు స్వీకరణలోనూ- అభిప్రాయ భేదాలు మరీ ఎక్కువైపోయిన సందర్భం ఇది. కొందరికి రైతూ, సేద్యమూ, ఆత్మహత్యలూ మాత్రమే కథావస్తువు. మరి కొందరికి నీళ్ళకరువూ, భూమీ, సెజ్‌లూ... వగైరా; ఇంకా కొందరికి వలసలు...

మరొకరికి వలసపాలకుల ఆధిపత్యం, వేరేవర్గానికి బడుగు బలహీన బతుకుల దోపిడీ మాత్రమే ఇతివృత్తం... స్త్రీవాదం, విభిన్న అస్థిత్వవాదాలూ... కథలో కూర్చుంటేనే చూస్తామనే తత్వం కొందరు పండితులది. 'మధ్యతరగతి కథలన్నీ కాలక్షేపపు కథలే.. కోస్తాలో కథ ఎండిపోయింది, చచ్చిపోయింది...' ఇలాంటి ప్రకటనలూ తక్కువగాయేం లేవు. ఏతావాతా పెద్దకన్ఫ్యూజన్! ప్రతి రచయితకూ పరిమితులుంటాయి. తెలిసిన ప్రపంచమూ, తెలిసిన బతుకులూ, తెలిసిన బాధావ్యథలూ వుంటాయి. ఒక దృష్టికోణం వుంటుంది. ఆ పరిధిలో మాత్రమే ఫలానా రచయిత ఫలానా కథ రాయగలడు. ఇది వాస్తవస్పృహ, యదార్థ విషయం!

ఈ యథార్థాన్ని తెలుసుకుని కథల్ని చదివి ఆనందించే పాఠకుల సంఖ్య విస్తారంగానే వుంది. అందుకనే మధ్యతరగతి బతుకు చిత్రణని మోసుకొస్తున్న కథలకీ చదువరుల ఆదరణా, పత్రికల ప్రోత్సాహం బాగానే లభిస్తున్నాయి ఇటీవల.

చలపాక ప్రకాష్ మధ్యతరగతి మనిషి. కష్టజీవి. ఆ తరగతి వారి బాగోగులూ, ఇక్కట్లూ, బాగా తెలుసుకున్న అనుభవశాలి. అధ్యయన శీలమూ బాగానేవుంది. ఈ రెండు బలాలతో తనదైన రచనా విధానాన్ని ఎన్నుకున్న కథకుడు.

కథావస్తువులన్నీ భావనాశ్రితాలుగా వుంటాయి. ప్రకాష్ కథానికల్లో, చిన్న ఆలోచనని, భావనని ఇతివృత్తంగా తీసుకుని అలవోకగా ఒక కథని చేసేస్తారు. 'రక్షణ కవచం', 'ఎక్కడుంది రక్షణ', 'హతవిధీ', 'వామ్మో అవార్డు', 'డబ్బారావ్ ఉచిత సలహా' వంటివన్నీ ఈ కోవకు చెందిన చిన్న చిన్న కథలు. వీటన్నిటా ప్రకాష్ వ్యంగ్యం పలుకుంది. ఈ కాలపు ధోరణుల మీదా, వ్యవస్థలోని దుర్మార్గం మీదా, మనుషుల్లోని బలహీనతల మీదా- ప్రకాష్ నిరసన ధ్వనిస్తుంది.

'రిటైర్‌మెంట్', ప్రేమాభిమానాలు' వంటి కథల్లో సన్నివేశ ప్రాధాన్యత కనిపిస్తుంది. సీన్లు ఎక్కువగా జరుగుతూ వుంటాయి. బలమైన సంఘటనలువుంటే కథానికల్లో వస్తువు సాంద్రతనీ, గాఢతనీ కూర్చు

కుంటుంది. ఇలాంటి సంఘటనాత్మక కథాశిల్పంతో రాసిన కథల్లో "చైతన్యం రావాలి" అన్న మంచి కథ వుంది. పిచ్చి జనం వస్తువ్యామోహానికీ, ఈజీ మనీకీ ఆకర్షితులై బోగస్ సంస్థల దోపిడీకీ, దౌర్జన్యానికీ, దుర్మార్గానికీ బలి అయిపోవటం ఈ కథలో ఇతివృత్తం. ఇలాంటి మరో మంచి కథ "ఆసరా" అనేది. తల్లిదండ్రుల పట్ల కొడుకుల నిరాదరణ కేంద్రకంగా మొదలైన వస్తువు, ఆడపిల్ల భారమౌతుందనే భావనతో పుట్టిన బిడ్డని నిరాదరణకి గురిచేసే తండ్రి దౌష్ట్యంతో కలగలుస్తుంది. చివరికి అలా వదిలేసిన తన కూతురే ఆ తండ్రికి వృద్ధాప్యంలో తనతోపాటు 'ఆసరా' కల్పిస్తుంది. మంచికథ. వాస్తవికతతో పాటు కథానికలో కథాత్మక వాస్తవికత ఉండాలంటాడు సుప్రసిద్ధ కథకులు బుచ్చిబాబుగారు. ఆసరాలో తండ్రి తన కూతురినే వృద్ధాప్యంలో అనూహ్యంగా కలుసుకోవటం, ఆమె సహకారాన్నీ, మమతనీ పొందటమే కథాత్మక వాస్తవికత!

అన్ని నిర్వచనాలకీ అతీతంగా ఎదుగుతోంది తెలుగు కథ. కొత్త కొత్త వస్తుగ్రహణం, కొత్త కొత్త ప్రయోగాలు వస్తున్నాయి. నూరేళ్లలో గతంలో ఎన్నడూ రానంత మరీ, మరీ, మరీ గొప్ప కథలు ఈ పాతికేళ్లలో వచ్చాయి; ఇప్పుడు వస్తున్నాయి. విశ్వవ్యాప్తంగా తన తేజోరేఖల్ని ప్రసరింపజేస్తోంది తెలుగు కథ. అలాంటి కథలన్నీ చదివింపబడాలి; పరిశీలింపబడాలి, మెలుపులు స్వీకరింపబడాలి!

ఇదీ వర్తమాన కథానికా సందర్భం. ఈ సందర్భంలో ప్రకాష్ కథాసంపుటి రావడం మిత్రుడుగా నాకు ఎంతో ఆనందదాయకంగా వుంది. నిండు మనస్సుతో ఆహ్వానిస్తున్నాను. ప్రకాష్‌కి అభినందనలు చెబుతున్నాను. కథానందాన్ని ఈ 'ప్రేమాభిమానాలు'లో పొందండి.

శుభాకాంక్షలతో.......

**- విహారి** తేది: 3-11-2010

జె.ఎస్.మూర్తి, మహాగణపతి గుడి వీధి, 16-11-310/
12/ఎ/1/1, సలీం నగర్ కాలనీ-2, మలక్‌పేట్,
హైదరాబాద్- 500 036. సెల్: 9848025600

# ప్రేమాభిమానాలు

**- పెద్దిభొట్ల సుబ్బరామయ్య**

ప్రసిద్ధ కథారచయిత

**ఇ**ది చలపాక ప్రకాశ్‌గారి కథల సంపుటి. విజయవాడ, పరిసరాలలోనూ ఈ పేరు సాహిత్యాభిమానులకు, సారస్వతాభిమానులకు, భాషాప్రేమికులకు చిరపరిచితం. ఆయన ప్రస్థావన, ఉనికిలేని సాహిత్య సభ ఈ మధ్య కాలంలో ఎక్కడా జరిగినట్లు నేనెరుగను.

కవిగా, రచయితగా 'రమ్యభారతి' త్రైమాసిక పత్రిక సంపాదకులు, ప్రచురణకర్తలుగా ఆయన చిన్న వయసులోనే పేరు సంపాదించుకున్నారు. వ్యక్తిగా ముందు ఆయనను గురించి ఒకమాట చెప్పాలి. ఎల్లప్పుడు చిరునవ్వులు చిందించే ముఖం, మెత్తని మృదువైన మాటల ధోరణి ఎవరినైనా ఇట్టే ఆకర్షిస్తాయి.

ఇప్పుడు చలపాక ప్రకాశ్ లోని రచయితను చూస్తు న్నాము. కాని ఇంతకుముందే ఆయనలో ఒక ఉత్తమ సాహత్యాభిమానిని, ఒక ఉత్తమ సాహిత్య కార్యకర్తగానూ కూడా చూశాము. ఉత్తమ కార్య కర్తలు లేని లోటు చాలా అనుభవించాము కదా!

ఈ కథల సంపుటిలో వున్న కథలన్నీ మన చుట్టూవున్న

సామాన్య జీవితాన్ని చిత్రించి, ఈనాటి సామాన్యుల జీవితంలోని సమస్య లను, కడగండ్లను, కన్నీళ్లను, చిన్నచిన్న ఆనందాలను, ఘనీభవించిన అసంతృప్తినీ చిత్రిస్తాయి. ఒకొక్క కథ ఒకొక్క జీవిత శకలం.

అయితే మన పాఠకులకు చాలామందికి కథలు సరిగ్గా చదివే పద్ధతి తెలియదు. కథలను వరుసగా అష్టోత్తర శతంలా చదువుకుంటూ పోతారు. ఏవీ మనసు పొరలలోకి వెళ్లవు. దానితో ఏదీ మిగలదు. చదివామనే వెర్రి, సంతృప్తి మాత్రం మిగులుతుంది. అందుచేత ఈ కథలను పనికిమాలిన సినిమా చూసినట్టుగా కాక కుదురుగా కూర్చుని, నెమ్మదిగా చదవాలి. అప్పుడే ఈ కథలలో రచయిత చిత్రించిన జీవితాన్ని అర్థం చేసుకోగలం. అంటే ఆ జీవితాన్ని మనం ప్రేమిస్తున్నామనే అర్థం. జీవితం పట్ల సానుభూతినీ, అవగాహననూ ప్రేమను కలిగించలేని రచన వ్యర్థం. దానికి నేడు పరం పరగా వస్తున్న సినిమాలే మంచి ఉదాహరణ. రచయిత బాధ్యత అతనిచుట్టూ, పాఠకుల చుట్టూ విస్తరించివున్న కష్టమయి జీవితాన్ని గురించిన అవగాహన కలిగించడమే! జీవితం నుంచి పారి పోవడం, జీవితాన్ని రంగులు పూసి చిత్రించడం ఎంతమాత్రం కాదు. ఈ విధి నిర్వహణలో మన రచయితలెందరో అద్భుత కథానిక సాహిత్యాన్ని సృష్టించి మనకు యిచ్చారు.

ప్రకాశ్ ఈ విషయంలో తనవంతు బాధ్యతను సమర్థంగా నిర్వహించాడనే చెప్పాలి. ఒక్కమాట... ఈ కథలన్ని అత్యుత్తమ మైనవనీ, అద్భుతమైనవనీ అంటే రచయితకూడా ఒప్పుకోడు. కాని మొత్తం మీద కథారచనకు కలం పట్టిన ప్రకాశ్ తనవంతు బాధ్యతను సంతృప్తికరం గానే నిర్వహించాడని చెప్పక తప్పదు. తెలుగు కథానిక శతజయంతి సందర్భంలో చివరిగా వెలువడుతున్న ఈ కథాసంపుటి ఎంతో ఆహ్వానించ తగ్గది. ఆయనకు ఆశీరభినందనలు.

**- పెద్దిభొట్ల సుబ్బరామయ్య**


అంబటినగర్, ఎర్రబాలెం పోస్ట్,

మంగళగిరి మండలం, గుంటూరుజిల్లా.

సెల్: 9849550924


పి.యస్: ఆయన ఊహా విభవానికీ వచో చమత్కృతికీ మొదటి కథ ఒక్కటి చాలుననీ నా అభిప్రాయం!

# నామాట

**మ**నిషికి కష్టం- సుఖం కలగలిసున్నట్లే, సీరియస్- కామెడీ అన్నవి కూడా రెండు కళ్ళలాగ జతకలిసి పెనవేసుకుంటాయన్నది నా అభిప్రాయం. అందుకే నా రచనలన్నీ ఈ రెండు ధోరణుల్లో సాగిపోతుంటాయి. ఇప్పుడు మనుషుల్లో, మనసుల్లో 'ప్రేమాభిమానాలు' ఏ విధంగా తగ్గుతున్నవో... ఆడపిల్లలపై కొనసాగుతున్న వివక్షను ప్రశ్నిస్తూ (ఎక్కువగా) సాగే రచనలే నా కథలకు వస్తువులు. ఆకోణంలో నుండి రాసిన కథలే ఈ 'ప్రేమాభిమానాలు'లో మీకు కనిపించి మరొకసారి మిమ్మల్ని ప్రశ్నిస్తాయి.

**'తెలుగు కథ'** శతాధిక సంబరాలు జరుపుకుంటున్న ఈతరుణంలో నా ఈ కథలు పుస్తకరూపంలో వెలుగుచూస్తున్నందుకు నాకెంతో ఆనందంగా ఉన్నది. ఈ కథలు మీరూ చదివి, మీ విలువైన అభిప్రాయాలభిమానాన్ని తెలియపరుస్తారని భావిస్తున్నాను.

వివిధ సాహిత్య ప్రక్రియల్లో ఎంతోకొంత ప్రవేశం ఉన్న నన్ను, మొదటిసారిగా 'కార్డు చెప్పే కథలు' ద్వారా కథారచయితను చేసిన **'మయూరి'** సచిత్ర వారపత్రిక (18 జనవరి 1991) సంపాదకులకు... మొట్టమొదటిసారిగా కథ రుచిని చవిచూపించిన మా నానమ్మ **చలపాక ఈశ్వరమ్మ**కు ఎంతో ఋణపడివుంటాను.

అలాగే ఇందులోని కథలు తమ పత్రికల్లో ప్రచురించి ప్రోత్సహించిన ఆంధ్రదర్శిని, కథాకేళి, పెళ్ళిపత్రిక, స్మైల్‌ప్లీజ్, సృజనప్రియ, జయంతి, పత్రిక మాసపత్రిక, ఆదివారం ఆంధ్రభూమి, ఆదివారం విశాలాంధ్ర, ప్రియదత్త, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక, ఆకాశిక్, ఉష పక్షపత్రిక **సంపాదకులకు**...

'ముందుమాట' రాసి ఆశీర్వదించిన ప్రసిద్ధ రచయిత **విహారి** గారికి...

**పెద్దిభొట్ల సుబ్బరామయ్య** గారికి...

ఈ సంపుటికి ముఖచిత్ర రూపశిల్పి **కళాసాగర్** గారికి...

నాకు అనేకవిధాలుగా సహకరించే నా **సాహితీమిత్రులకు**...

నాపై ఎంతో అభిమానంతో ప్రోత్సహించే **బంధుమిత్రులకు**...

ఈ సందర్భంగా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెల్పుకుంటున్నాను.


మీ

- చలపాక ప్రకాష్

పి.బి.నెం.5,

విజయవాడ- 520 001

సెల్ నెం.9247475975

E-mail:Chalapaka_prakash@yahoo.co.in

chalapaka@gmail.com

# విషయ సూచిక


1. ఎక్కడుంది రక్షణ? ......................................11
2. హతవిధీ ......................................13
3. ఆసరా ......................................15
4. ఈ కాలం పిల్లలు ......................................21
5. ప్రేమాభిమానాలు ......................................27
6. తృప్తి ......................................32
7. రిటైర్‌మెంట్ ......................................35
8. నిబద్ధత ......................................42
9. చైతన్యం రావాలి ......................................49
10. రక్షణ కవచం ......................................57
11. ఎవరది? ......................................62
12. కొత్త రేడియో లీల ......................................74
13. పసిపాపకే మాటలొస్తే..!......................................79
14. డబ్బారావ్ ఉచిత సలహా......................................83
15. వామ్మో అవార్డు ......................................87
16. టిట్‌ఫర్‌టాట్ ......................................95
17. లోకపు రీతి ......................................98



# ఎక్కడుంది రక్షణ?

అది పోలీస్ స్టేషన్.

"రక్షించండి... రక్షించండి" అని అరుచుకుంటూ పోలీస్ స్టేషన్‌లోకి పరుగు పరుగున వచ్చింది ఓ యువతి.

అది చూసి ఎస్సై "ఏమిటమ్మా ఆ కంగారు?" అని అడిగాడు.

"రక్షించండి సార్. వాళ్ళు నన్ను నరకటానికి వస్తున్నారు" అని వేడుకుంది.

"చూడు తల్లీ! నిన్ను రక్షించడానికి ఇది మా పోలీస్ డిపార్ట్‌మెంట్ పరిధిలోని కేసు కాదు. కనుక నువ్వు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారిని కలువు. వారే నిన్ను రక్షించగలరు" చెప్పాడు తాపీగా.

ఽ ˊ క క

అది ఫారెస్ట్ ఆఫీసర్ వారి కార్యాలయం.

"సార్! నన్ను రక్షించండి.. నన్ను నరకడానికి తరుముకొస్తున్నారు ఆ కసాయి వాళ్ళు" అని వేడుకుంది.

"హ్హా హ్హా హ్హా ! నిన్ను రక్షించాలా? నిన్ను రక్షిస్తే మాకేమొస్తుంది. అందుకే నిన్ను నరుక్కోమని మేమే వెనుక నుండి అధికారమిచ్చాం" అన్నాడా ఫారెస్ట్ ఆఫీసర్.

ఇక తనకక్కడ రక్షణ దొరకదని తెల్సుకుని ఆమె కోర్టువైపుకు పరుగందుకుంది.

అది కోర్టు హాలు–

"రక్షించండి... రక్షించండి" అంటూ కోర్టులోకి ప్రవేశించింది ఆ యువతి.

"ఏమైంది తల్లీ నీకు? నీకొచ్చిన కష్టం ఏమిటో ఆ బోనులోకి వచ్చి చెప్పుకో" అన్నారు జడ్జి.

ఆమె బోనులోకెళ్ళి నిల్చుంది.

"నా పేరు సంస్కృతంలో వృక్షమని, తెలుగులో చెట్టు అని పిలుస్తారు సార్. నా మిత్ర వృక్షాలన్నింటినీ నరికేసి ఇప్పుడు నన్ను నరకడానికి వస్తున్నారు సార్ ఆ కసాయి వాళ్ళు. వారి బారినుండి నన్ను మీరే రక్షించాలి" అని తన మొర వినిపించింది ఆ యువతి.

"చూడు తల్లీ! మీ వృక్ష జాతిని కాపాడడం కోసం ప్రభుత్వం ఎన్నో చట్టాలు చేసింది. ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మీకోసం ప్రత్యేకంగా ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కూడా పనిచేస్తోంది. ఈ రకంగా ఎన్నో విధాలుగా మీ ఎదుగుదల కోసం రక్షణ కల్పి స్తుంటే మరి నువ్వేంటి మీ జాతిని నరికేస్తూ, నాశనం చేస్తున్నారని అభియోగం మోపు తున్నావు?" నిలదీసారు జడ్జి.

"నిజం సార్! నేను చెప్పేది పచ్చి నిజం" ఏడుస్తున్న ధోరణిలో చెప్పింది ఆ యువతి.

"చూడు తల్లీ! మా న్యాయస్థానానికి సాక్ష్యాలు, ఆధారాలు కావాలి. అవి వుంటేనే మేము నీకు సాయపడగలము. లేకుంటే ఏమీ చేయలేము" తన నిస్సహాయతను తెలియ జేసారు జడ్జి.

ఆమె చేసేది ఏమీ లేక ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ బీలా చూపులు చూస్తూ... కోర్టు బైటకు వచ్చింది.

అంతే....!

కోర్టు మెట్లు దిగిన వెంటనే నాలుగువైపుల నుండి కసాయివాళ్ళు వచ్చి ఫట్‌ఫట్ మంటూ గొడ్డళ్ళతో ఆమెను నరికేసి ముక్కలు ముక్కలు చేసేసారు.

"హే భగవాన్! ఏమిటీ మాకీ శిక్ష!... అసలు మమ్మల్నెందుకు ఈ భూమ్మీద పుట్టించావు. గత జన్మలో మేం ఏం పాపం చేసామని మాకీ శిక్ష? వాతావరణ కాలుష్యాన్ని అరికట్టడంలో, వర్షాభావాన్ని నివారించడంలో, గాలి శుద్ధి చేయడంలో, ఆక్సీజన్ అందించడంలో, తినడానికి తిండి, ఉండడానికి నీడ, తాగడానికి నీరు అందిస్తూ ఈ మానవుడికి ఎన్నో రకాలుగా ఉపకారిగా ఉంటున్నామే... అలాంటిది మా మీద ఏమాత్రం విశ్వాసం లేకుండా ఈ మానవజాతి మా మీద కత్తిదూయడమేమిటీ? ఇదేమి న్యాయం? ఇదేమి ధర్మం?" అని రోదిస్తూ నేలకొరిగింది వృక్షమనే ఆ యువతి.క

(ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక 28-1-1999)



# హతవిధీ...!

అది కలియుగం అంతం కానున్న కాలం.

శ్రీ వెంకటేశ్వర స్వాముల వారు మరోసారి భూమి మీద మానవుని రూపంలో తన కొత్త అవతారంతో సాక్షాత్కరించారు.

ఈ కలియుగంలో తనతో పాటే తన అర్థాంగులైన శ్రీదేవీ, భూదేవీ మానవ రూపంలో భూమి మీద ఎక్కడో ఒకచోట పుట్టి వుండా' లని ఆయనకు హఠాత్తుగా గుర్తుకొచ్చింది. అంతే!... గుర్తుకొచ్చిన వెంటనే భూమి మీద వున్న దేశ విదేశాలు వెతకటం ప్రారంభించారు తన అర్థాంగుల కోసం.

ఉహు!.. ఎక్కడా ఆయనకు కనిపించలేదు. వెదికి వెదికి విసిగి వేసారిన వెంకటేశ్వర స్వాములవారు చిట్టచివరకు తిరుపతి చేరుకున్నారు.

తన సహధర్మచారిణులు కనిపించలేదన్న బాధతో చింతిస్తూ తిరుమల కొండ మీదకు నడిచి వెళ్తున్న వెంకటేశ్వర స్వాములవారికి అనుకోకుండా నారద మహర్షులవారు ఎదురు పడ్డారు.

నారద మహర్షుల వారిని చూసిన వెంటనే వెంకటేశ్వర స్వాముల వారికి ఎక్కడ లేని ఉత్సాహం వచ్చింది. త్రిలోక సంచారి అయిన నారద మహర్షికి తన శ్రీదేవి, భూదేవిల విషయం తెలియకుండా వుంటుందా అన్న ఆనందంతో ఓ క్షణం ఒళ్ళు పులక రించింది.

కొత్త అవతారంలో వున్న వెంకటేశ్వర స్వాములవారిని, వారి దివ్య అవతార

కారణాన్ని ముందుగానే గ్రహించిన నారద మహర్షులవారు, వెంకటేశ్వరస్వామి వారిని చూడగానే వారిని గుర్తించగలిగారు. ముందుగా వెంకటేశ్వర స్వాములవారిని తన పాండిత్య సంపదతో స్తుతించి చివరికి "ఏమిటి స్వామి మీకీ దుస్థితి! ఎలా వుండవల్సిన వారు ఎలా అయిపోయారు? మీకీ స్థితి పట్టడానికి కారణం ఏమిటి స్వామీ?" అని అడిగారు నారద మహర్షులవారు.

"ఏమి చెప్పెదను నారదా! నేను ఎన్ని జన్మలెత్తినా నాతోపాటు తోడునీడగా శ్రీదేవి, భూదేవిలు కూడా వుండేవారు. కనుక నేడుకూడా శ్రీదేవి, భూదేవిల పుట్టుక గురించి ఈ ప్రపంచం మొత్తం వెదికితిని. కాని ఎక్కడా వారు పుట్టినట్టు జాడే కనిపించ ట్లేదు. నీవు సర్వలోక సంచారివి. నా శ్రీదేవి, భూదేవి పవిత్రమైన ఈ భూమ్మీద ఎచట జన్మించి వున్నారో నీకు తెలిస్తే చెప్పగలవు!" అని తన బాధను తెలియచేశారు వెంకటేశ్వర స్వాములవారు.

దానికి నారద మహర్షులవారు–

"స్వామీ! ఈ విషాద వార్తను మీకు ఏ విధంగా విన్నవించగల వాడను? ఈ కలియుగాంత కాలంలో భూమి మీద ఆడశిశువుల పుట్టుక ఎక్కువగా జరిగింది. ఈ విధంగా ఆడశిశువులు పుట్టుక ఎక్కువగా వున్న కారణంగా, వారు పెరిగి పెద్ద అయ్యే సరికి లక్షలలో కట్నకానుకలిచ్చి పెళ్ళి చెయ్యలేక కొందరు, ఆడపిల్ల పుడితే ఒకరికి తలవొగ్గి వుండవల్సి వస్తుందన్న స్వార్థంతో మరికొందరు, ఆడశిశువులు తల్లి కడుపులో ఉండగానే 'స్కానింగ్' అనే పరికరం ద్వారా తెల్సుకొని, వారు పుట్టి భూమిమీద పడకుండా, గర్భాన్ని తొలగించుకుని జాగ్రత్త పడుతున్నారు.

ఒకప్పుడు ఆడపిల్ల పుడితే 'లక్ష్మీదేవి తమ ఇంట జన్మించి'నట్టు భావించే మానవులు, నేడు ఆడపిల్ల పుడితే అరిష్టం అన్న విధంగా ప్రవర్తిస్తున్నారు స్వామి. ఈ కారణంగా భూప్రపంచంలో ఆడపిల్లల పుట్టుకే అంతరించి పోయింది. అందువల్లనే మీ సహధర్మచారిణులు శ్రీదేవి, భూదేవిల పుట్టుక ఈ కలియుగ అంతంలో జరుగలేదు స్వామీ!" అంటూ అసలు విషయం బాధగా వివరించారు నారద మహర్షులవారు.

"హతవిధీ!" అని అనుకుంటూ తల పట్టుకున్నారు శ్రీవెంకటేశ్వర స్వాములవారుక

('జయంతి' సమగ్ర మాస పత్రిక, సెప్టెంబర్ 1999)

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2435**

* * *